| Publication | Edition | Date | Page |
|---|---|---|---|
| Andhra Jyoti | Ranga Reddy | February 7, 2014 | 07 |

**ATDC India introduces skill camp in Shamshabad, in collaboration with GMR Varalakshmi Foundation**

# మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి

## -ఐఏఎస్ అధికారి కేవీ సత్యనారాయణ

శంషాబాద్ ఎయిర్‌పోర్టు: మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలని హ్యాండ్‌లూమ్స్ అండ్ టెక్స్‌టైల్స్ అప్పెరల్ ఎక్స్‌పోర్ట్ పార్క్ డైరెక్టర్, ఐఏఎస్ అధికారి కేవీ సత్యనారాయణ మహిళలకు సూచించారు. గురువారం శంషాబాద్ విమానాశ్రయంలో జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్, ఏటీడీసీ సంయుక్త ఆధ్వర్యంలో స్మార్ట్ స్కిల్ క్యాంప్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శంషాబాద్ సమీపంలో ఉన్న 43 గ్రామాల పేద మహిళలకు శిక్షణా తరగతులు నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ శిక్షణా తరగతుల ద్వారా మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించవచ్చన్నారు. ఈ శిక్షాణ తరగతులు 45 రోజుల పాటు కొనసాగుతాయని, దీనిలో ప్రధానంగా టైలరింగ్ శిక్షణ ఉంటుందన్నారు. రెండు లక్షల యాభై వేల మందికి శిక్షణ ఇవ్వాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం స్మార్ట్ స్కిల్ క్యాంపులను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ సహకారంతో ఏటీడీసీ పాలుపంచుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఫ్యాషన్ డిజైన్ అండ్ అప్పెరల్ పరిశ్రమలో సరయిన వాతావరణం సృష్టించే క్రమంలో 250 సెంటర్ల ద్వారా 300 కోట్ల రూపాయల ఖర్చుతో ఈ శిక్షణను అందించనున్నారు. ఇప్పటివరకు 52 వేల మంది అభ్యర్థులకు శిక్షణ ఇచ్చామన్నారు. ఏటీడీసీ సీఈవో డాక్టర్ కోషి మాట్లాడుతూ.. ఏటీడీసీ ఇప్పుడు ప్రవేశదశ ఉద్యోగాలకు అప్పెరల్ పరిశ్రమల్లో 5 వేల నుంచి 8 వేల రుపాయల వరకు జీతం అందిస్తోందన్నారు. కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన మహిళలు, జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సత్యనారాయణ

| Publication | Edition | Date | Page |
|---|---|---|---|
| Eenadu | Ranga Reddy | February 7, 2014 | 05 |

**ATDC India introducees skill camp in Shamshabad, in collaboration with GMR Varalakshmi Foundation**

# జీఎంఆర్ వీఎఫ్‌లో ఉపాధి శిక్షణా కేంద్రం ప్రారంభం

**శంషాబాద్, న్యూస్‌టుడే:** ఏటీడీసీ స్మార్ట్ స్కిల్ క్యాంప్‌ను గురువారం శంషాబాద్ ఎయిర్‌పోర్టులోని జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ శిక్షణా కేంద్రంలో ప్రారంభించారు. ఈ శిబిరాన్ని హ్యాండ్‌లూమ్స్ అండ్ టెక్స్‌టైల్స్, అపెరెల్ ఎక్స్‌పోర్టు పార్కు డైరెక్టర్ కె.వి.సత్యనారాయణ ముఖ్యఅతిథిగా విచ్చేసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ శిబిరం ద్వారా పరిసరాలలోని 43 గ్రామాల మహిళలకు 45 రోజుల పాటు స్మార్ట్-టైలర్ శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పిస్తారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో అత్యధిక ఉద్యోగ అవకాశాలను అపెరెల్ పరిశ్రమ ద్వారా కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ రంగంలో నైపుణ్యం కొరత ఉందని ప్రస్తుత శిబిరం ద్వారా నైపుణ్యం ఉన్న కార్మికులను తయారు చేయవచ్చని వివరించారు. ఏటీడీపీఅండ్ ఐఏఎం డీజీ, సీఈఓ డాక్టర్ డార్లి కోషి తదితరులు పాల్గొన్నారు.



ప్రారంభిస్తున్న కె.వి.సత్యనారాయణ

| Publication | Edition | Date | Page |
| --- | --- | --- | --- |
| Namaste Telengana | Ranga Reddy | February 7, 2014 | 05 |

**ATDC India introduces skill camp in Shamshabad, in collaboration with GMR Varalakshmi Foundation**

# సాంకేతిక నైపుణ్యం ఉంటేనే ఉద్యోగావకాశాలు

## ఐఏఎస్ అధికారి కేవీ సత్యనారాయణ

## జీఎంఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శంషాబాద్‌లో స్మార్ట్ సిల్క్ క్యాంప్



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఐఏఎస్ కేవీ సత్యనారాయణ

శంషాబాద్, ఫిబ్రవరి 6 (టీ మీడియా) : సాంకేతిక నైపుణ్యం ఉన్నవారికే ఉద్యోగావకాశాలు వస్తాయని ఐఏఎస్ కేవీ సత్యనారాయణ పేర్కొన్నారు. జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో గురువారం స్మార్ట్ సిల్క్ క్యాంప్‌ను ఏటీడీసీ సౌజన్యంతో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని డైరెక్టర్, హ్యాండ్‌లూమ్ అండ్ టెక్స్‌టైల్, అపెరల్ ఎక్స్‌పోర్టు పార్క్ అధికారి కేవీ సత్యనారాయణ ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసి సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఏటీడీసీ ద్వారా రూ. 8 కోట్లతో 8 వేల మందికి శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. స్మార్ట్ సిల్క్ క్యాంప్ ద్వారా ఎయిర్‌పోర్టు సమీపంలోని 43 గ్రామాల ప్రజలకు, పేద మహిళలు లబ్ధి చేరుకుందని తెలిపారు. ఈ శిక్షణ శిబిరంలో మహిళలు తమ నైపుణ్యాలను పెంపొందించుకోవడంతో పాటు ఉగ్యోగావకాశాలను పొందవచ్చన్నారు. మహిళలు అభివృద్ధి చెందినప్పుడే దేశాభివృద్ధి జరుగుతుందన్నారు. అత్యధిక ఉద్యోగావకాశాలు కల్పిస్తున్న పరిశ్రమ అపెరల్ పరిశ్రమ అని అన్నారు. చేనేతరంగంలో ఉద్యోగుల కొరత ఉందన్నారు. ఉన్నవారికి సరైన నైపుణ్యత లేకపోవడంలో ఈ రంగంలో వెనకబడుతున్నారని వివరించారు. నైపుణ్యత కలిగిన వారికే ఉద్యోగ అవకాశాలతోపాటు అధికమొత్తంలో జీతాలు లభిస్తాయని తెలిపారు. ఏటీడీసీ ప్రాంభించిన స్మార్ట్ స్కిల్ క్యాంప్ ద్వారా పేద మహిళల జీవితంలో పెనుమార్పులు వస్తాయన్నారు. ఏటీడీసీ ప్రారంభించిన సెంటర్లు (స్కిల్స్ ఫర్ మాన్యూఫాక్చరింగ్ ఆఫ్ అపెరల్ త్రూ రిసెర్చ్ అండ్ ట్రైనింగ్)ను భారత టెక్స్‌టైల్ మంత్రిత్వశాఖ ప్రాంభించిన ఇంటిగ్రేటెడ్ స్కిల్ డెవలప్‌మెంట్ స్కీమ్ (ఐఎస్‌డీఎస్)ను అమలు చేసే క్రమంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఐఎస్‌డిఎస్ క్రింద అపెరల్ ట్రైనింగ్ అండ్ డిజైన్ సెంటర్(ఏటీడీపీ) ఆధ్వర్యంలో ఖచ్చితంగా రెండు లక్షల యాభై మంది అభ్యర్థులకు శిక్షణ ఇవ్వాల్సి ఉంటుందన్నారు. ఫ్యాషన్, అప్పెరల్ పరిశ్రమలో 250 సెంటర్ల ద్వారా రూ. 300 కోట్ల వ్యయంతో ఈ శిక్షణ అందించనున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం డీజీ అండ్ సీఈవో డాక్టర్ డార్లీ కోషి మాట్లాడుతూ..ఏటీడీసీ స్మార్ట్‌లో శిక్షణ పొందినవారికి అపెరల్ పరిశ్రమలో రూ.5 వేల నుంచి రూ.8 వేల వరకు జీతాలు లభిస్తాయని తెలిపారు. పదో తరగతి పాస్, ఫెయిల్ అయినా.. 18 నుంచి 25 ఏళ్ల లోపు ఉన్న మహిళలు 45 రోజుల పాటు ఏటీడీసీలో ట్రైనింగ్ తీసు కోవడానికి అర్హులని తెలిపారు. ఈ శిక్షణా కాలంలో ఉచిత రవాణా సౌకర్యంతో పాటు భోజన వసతి కల్పిస్తామన్నారు. దేశవ్యాప్తంగా 22 రాష్ట్రాల్లోని 85 నగరాల్లో ఏటీడీసీ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

| Publication | Edition | Date | Page |
|---|---|---|---|
| Siasat | Ranga Reddy | February 7, 2014 | 02 |

**ATDC India introduces skill camp in Shamshabad**



## جی ایم آر ورالکشمی فاونڈیشن میں خواتین کے لیے ٹریننگ کیمپ کا آغاز

شمس آباد۔ 6۔فروری: (سیاست نیوز): جی ایم آر ورالکشمی فاونڈیشن شمس آباد میں ATDC کی جانب سے خواتین کے لیے مختصر مدتی کورس کا آغاز کیا گیا جس میں مہمان خصوصی کی حیثیت سے کے وی ستیہ نارائنا ہینڈلوس اینڈ ٹکسٹائیلس ڈائرکٹر نے شرکت کرتے ہوئے خواتین سے خطاب کرتے ہوئے کہا کہ خواتین کے لیے روزگار حاصل کرنے کا یہ بہترین موقع ہے۔ان ٹریننگ کے ذریعہ جو مختصر مدتی ہے جن میں ٹریننگ حاصل کرتے ہوئے ملازمت حاصل کرسکتے ہیں یا گھر بیٹھے بھی ٹیلرنگ ، ایمبرائیڈری وغیرہ کرسکتے ہیں ۔جس سے گھر کی معاشی حالت بہتر ہوسکتی ہے۔حکومت کی جانب سے بھی خواتین کے لیے روزگار کے کئی اسکیمات ہے اس سے بھی استفادہ کیا جاسکتا ہے۔خواتین چھوٹی چھوٹی ملازمتیں بھی کرتے ہوئے غربت کے خاتمہ کے لیے پہل کرسکتے ہیں ۔آج کے جدید دور میں خواتین بھی مردوں کے ساتھ مل کر کام کررہے ہیں ۔ ریاست میں جتنے بھی انڈسٹریز ہیں وہ آگے آتے ہوئے خواتین کے لیے ملازمتیں فراہم کریں۔اس موقع پر ڈاکٹر ڈارلی کوشی ڈی جی اینڈ سی ای او اے ڈی ڈی سی کے علاوہ جی ایم آر ورالکشمی فاونڈیشن شمس آباد کے عہدیدار موجود تھے۔۔